క్లుప్తంగా

పనులు ప్రారంభం



పనుల ప్రారంభంలో గౌడకులస్తులు

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామం ఎల్లమ్మ దేవాలయం వద్ద సిమెంట్ బెడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిధులు మంజూరు చేయగా దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గౌడ కులస్తులు శుక్రవారం పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేశ్, మాజీ ఉపసర్పంచ్ మాడుగుల రత్నాకర్‌రెడ్డి, దేవాలయాభివృద్ధి కమిటీ చైర్మన్ పూదరి లక్ష్మీరాజంగౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు పొన్నం కనకయ్య, గౌడ సంఘం నాయకులు కోయ్యడ పర్శారాం, అశోక్, పూదరి లింగయ్య, అంజయ్య, బండారి మధు, పర్శయ్య, సతీశ్, లక్ష్మీరాజం, కనకయ్య, గౌతమ్, సంజయ్ పలువురు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న ఏసీపీ, సీఐ

హుజూరాబాద్: పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న సంపత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయ కుటుంబ సభ్యులకు ఏసీపీ జీవన్‌రెడ్డి, సీఐ బొల్లం రమేశ్ శుక్రవారం రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రత్యేకాధికారికి వినతి



వినతిపత్రం సమర్పిస్తున్న మాజీ సర్పంచ్

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని రంగాపూర్ గ్రామ ప్రత్యేక అధికారి కొమ్మిరెడ్డి జీవన్‌రెడ్డిని శుక్రవారం మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ శాలువాతో సత్కారించారు. అనంతరం వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసి ఎంబీ రికార్డు చేయించామని తెలిపారు. కొంత కాలంగా స్టేట్ ఫైనాన్స్ కమిషన్ గ్రాండ్ వేయకుండా ఉండడంతో బిల్లులు తీసుకోలేకపోయామని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి విషయం తీసుకెళ్లి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు.

ఎంపీడీవోకు..



వినతిపత్రం ఇస్తున్న లబ్ధిదారులు

ఇల్లందకుంట: మండలంలోని దళితబంధు లబ్ధిదారులకు రెండో విడత నిధులు మంజూరు చేయాలని దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాకేశ్, రాజు, మురళి, విజయ్, తిరుపతి, రాజేశ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు బియ్యం



రామడుగు: మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబాలకు ఎన్ఆర్ఐ తోట సత్యం తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శుక్రవారం 25 కిలోల చొప్పున బియ్యం బస్తాలను అందజేశారు. సత్యం ప్రతినిధి గ్రామానికి చెందిన పోచాలు పంపిణీ చేశారు. అలాగే కొన్ని కుటుంబాలకు నగదు అందజేశారు. అనంతరం నిరుపేదలతో సత్యం ఆన్‌లైన్‌లో మాట్లాడి ఎలాంటి ఇబ్బంది ఉన్నా తనవంతు సహాయం అందజేస్తానని వారికి తెలిపారు.

సమ్మె నోటీసు అందజేత

విద్యానగర్(కరీంనగర్): ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ పాల్గొంటున్నట్లు శుక్రవారం లేబర్ కమిషనర్ రమేశ్‌బాబుకు ఏఐటీయూసీ నాయకులు సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కటికిరెడ్డి బుచ్చన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు నరసయ్య, సుల్తాన్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కొందరికే అల్పాహారం

- ముందుకుసాగని సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం
- వారం వారం విస్తరించాలని ఆదేశాలు
- వడ్డించేందుకు ముందుకురాని నిర్వాహకులు
- బిల్లులు వస్తాయో లేదోనని అనుమానం
- అందని బిల్లులు, వేతనాలు



మానకొండూర్: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉదయం వేళ అల్పాహారం అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం చేపట్టిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ముందుకుసాగడం లేదు. ప్రతీ వారం పథకాన్ని పాఠశాలల్లో విస్తరించుకుంటూ వెళ్లాలని ఉన్నతాధికారుల ఆదేశాలున్నా పథకం అమలు కావడం లేదు. అల్పాహారం వడ్డించే కార్యక్రమం మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అప్పగించగా బిల్లులు వస్తాయో లేదోనని నిర్వాహకుల్లో అనుమానాలు నెలకొనడంతో పథకం ఉద్దేశం నీరుగారిపోతోంది. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు మండల స్థాయి అధికారులు నచ్చజెప్పుతున్నా విద్యార్థులకు అల్పాహారం అందిచేందుకు ముందుకురావడం లేదు. ప్రతి విద్యార్థికి ఉదయం పూట అల్పాహారం అందించడానికి చేపట్టిన పథకం కొంతమంది విద్యార్థులకే అన్నచందంగా మారింది.

కొన్ని పాఠశాలల్లోనే అమలు

గత ప్రభుత్వం 2023 అక్టోబర్ 26న పథకాన్ని ప్రారంభించింది. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గంలో నాలుగు ప్రభుత్వ పాఠశాలల చొప్పున తొలుత పథకాన్ని మొదలుపెట్టారు. ప్రతీ వారం పథకాన్ని మిగతా పాఠశాలల్లో అమలు చేసుకుంటూ వెళ్లాలని ఉన్నతాధికారులు సూచించారు. మధ్యాహ్న భోజనం వడ్డించే నిర్వాహకులకే బాధ్యత అప్పగించారు. ప్రతి విద్యార్థికి అల్పాహారం అందించేందుకు ఒక్కో విద్యార్థికి పదిరూపాయల చొప్పున ప్రభుత్వం చెల్లించనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారు గ్రామీణ ప్రాంత విద్యార్థులే కాబట్టి పథకం చాలా ఉపయోగపడుతుందని భావించారు. జిల్లాలో 651 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా కేవలం 197 ప్రభుత్వ పాఠశాలల్లోనే పథకం కొనసాగుతోంది. మిగితా ప్రభుత్వ పాఠశాలల్లో పథకం అమలుకావడం లేదని స్పష్టంగా అర్థం అవుతోంది.

నిలిచిన బిల్లులు

సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం రెండు నెలల పాటు సవ్యంగా కొనసాగిన ఆ తర్వాత అంతంతమాత్రంగా కొనసాగుతోంది. వడ్డించే నిర్వాహకులకు డబ్బులు వస్తాయో లేదోనని అనుమానం రేకెత్తడంతో పథకం ముందుకుసాగడం లేదు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 426, ప్రాథమికోన్నత పాఠశాలలు 76, ఉన్నత పాఠశాలలు 149 ఉన్నాయి. 197 పాఠశాలల్లోని 6318 మందికి మాత్రమే పథకం ద్వారా అల్పాహారం అందుతుంది. ఇప్పటికే జిల్లాలో రూ.43 లక్షల వరకూ బిల్లులు అందాల్సి ఉంది. వడ్డించేవారికి బిల్లులు అందకపోవడంతో పథకం పట్ల ఆసక్తి చూపించడం లేదని తెలుస్తోంది. మెనూ ప్రకారం ఇడ్లీ, పూరి, సాంబర్ మిల్లెట్స్ ఇడ్లీ, పొంగల్ అందించాల్సి ఉండగా, బిల్లులు రాకపోవడంతో నిర్వాహకులు ఉప్మానే అల్పాహారంగా అందిస్తున్నట్లు సమాచారం. సోమవారం ఇడ్లీ, సాంబర్, మంగళవారం పూరి, ఆలుకూర్మ, బుధవారం ఉప్మా, సాంబర్‌గురువారం మిల్లెట్స్, ఇడ్లీ, శుక్రవారం మిల్లెట్స్ ఇడ్లీ, చట్నీ, శనివారం పొంగల్, సాంబర్ అందించాలి.

ఆరోగ్యం మెరుగ్గా ఉంటది



సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రతి పాఠశాలలో అమలు చేయాల్సి ఉంది. ప్రతి వారం పథకాన్ని పాఠశాలల్లో అమలు చేసుకుంటూ పోతున్నాం. అల్పాహారం అందిచడంతో విద్యార్థుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. జిల్లాలోని అన్నీ పాఠశాలల్లో పథకం అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. – జనార్దన్‌రావు, డీఈవో

బాధ్యతలు స్వీకరణ, సన్మానం



వీణవంకలో జీపీ మాజీ పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న అధికారులు

మానకొండూరు: గన్నేరువరం మండలం ఖాసీంపేట గ్రామపాలక వర్గాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగిరెడ్డి లక్ష్మీకాంతారెడ్డి ఆధ్వర్యంలో జీపీ పాలకవర్గ సభ్యులను శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ స్వప్న, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు తిరుపతి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, కొమురయ్య, కార్యదర్శి ఆనంద్, కారోబార్ పర్శరాములు, సిబ్బంది ఉన్నారు.

వీణవంక: ఐదేళ్ల గ్రామ అభివృద్ధికి సహకరించిన అధికారులు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులకు రుణపడి ఉంటానని వీణవంక మాజీ సర్పంచ్ నీల కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ భవనంలో శుక్రవారం మాజీ పాలకవర్గాన్ని అధికారులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గ్రామంలో చేసిన అభివృద్ధిపనులను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత, ఉపసర్పంచ్ ఓరెం భానుచందర్, పంచాయతీ కార్యదర్శి రావూఫ్, గ్రామ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

రామడుగు: రామడుగు ప్రత్యేకాధికారిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో భాస్కర్ రావును గ్రామ పంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి, శ్రీనివాస్, కర్ల శ్రీనివాస్, జిట్టుపల్లి వీరయ్య, జవ్వాజీ అజయ్, మల్లేశం, చెంద్రయ్య, లచ్చయ్య పలువురు పాల్గొన్నారు.

మానకొండూర్/మానకొండూర్‌రూరల్: మండలంలోని 27 గ్రామ పంచాయతీలకు 18 మంది ప్రత్యేక అధికారులుగా శుక్రవారం జీపీ కార్యాలయాలలో బాధ్యతలు స్వీకరించినట్లు ఎంపీడీఓ రాజేశ్వర్‌రావు తెలిపారు. స్పెషల్ ఆఫీసర్లకు కార్యదర్శులు, మాజీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు,తదితరులు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

జమ్మికుంట: మండలంలోని అంకూషాపూర్ జీపీ స్పెషల్ ఆఫీసర్‌గా తహసీల్దార్ రజని బాధ్యతలను స్వీకరించారు. మాజీ సర్పచ్ రాజిరెడ్డి,వార్డు సభ్యులు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

శంకరపట్నం: మండలంలోని వివిధ గ్రామాలకు తహసీల్దార్ అనుపమ, ఎంపీడీఓ శ్రీవాణి, సూపరింటెండెంట్ శ్రీధర్, ఎంపీఓ బషీరొద్దీన్, ఏఓ శ్రీనివాస్, పశువైద్యాధికారులు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టారు.



జమ్మికుంట: స్వాగతం పలుకుతున్న మాజీ సర్పంచ్



రామడుగు: ఎంపీడీవోను సన్మానిస్తున్న నాయకులు

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న హెచ్ఎం లక్ష్మారెడ్డి

కరీంనగర్‌రూరల్: విద్యార్థులు మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యుడు మనోహర్ అన్నారు. కరీంనగర్ మండలం చామనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన స్నేహిత కార్యక్రమంపై అవగాహన సమావేశంలో మాట్లాడారు. బాలికలు సరైన పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు కె.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలన్నారు. బాలికలు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల, ఏఎస్సై దామోదర్‌రావు, దుబ్బపల్లి పంచాయతీ కార్యదర్శి ఎం.సరిత, స్నేహిత కార్యక్రమ ఇన్‌చార్జి గాయత్రి, ఉపాధ్యాయులు అబ్దుల్ బాసిత్, వైకుంఠం, బలరాంసింగ్, ఇన్నారెడ్డి, లక్ష్మి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టీఎల్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

సప్తగిరికాలనీ: తెలంగాణ లెక్చరర్స్ ఫోరం (టీఎల్ఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం రాష్ట్ర సమన్వయకర్త పోకల నాగయ్య శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సత్యనారాయణరాజు, సదానందచారి, మధుకర్, వెంకటరమణ, ధాకేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 552 మంది గైర్హాజరు

కరీంనగర్: జిల్లాలో శుక్రవారం ప్రారంభమైన ఇంటర్, వొకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలకు ఉదయం 322 మంది, మధ్యాహ్నం 230 మంది మొత్తంగా 552 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని డీఐఈవో జగన్మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 5,671 మంది విద్యార్థులకు 5,119 మంది హాజరయ్యారని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

మానకొండూర్: 33/11 కేవీ పరిధిలోని విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గన్నేరువరం, ఖాసీంపేట, పారువెల్ల, చొక్కారావుపల్లి, చాకలివానిపల్లె, మైలారం, సాంబయ్యపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఏఈ కె.ఆంజనేయులు ప్రకటనలో తెలిపారు.

తిమ్మాపూర్: మండలంలోని అల్గునూరు ట్రాన్స్‌కో పరిధిలోని మన్నెంపల్లి సబ్‌స్టేషన్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకటరమణ తెలిపారు. మన్నెంపల్లి, మల్లాపూర్, పోరండ్ల గ్రామాలలో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, విద్యుత్ తీగల కింద ఉన్న చెట్లు కొమ్మల తొలగింపులో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

సబ్‌జైలు సందర్శన



వివరాలు తెలుసుకుంటున్న వెంకటేశ్

హుజూరాబాద్: పట్టణంలోని సబ్‌జైలును జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, ఇన్‌చార్జి చైర్మన్ కె.వెంకటేశ్ శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా ఖైదీల యోగక్షేమాలను, భోజన వసతి, ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సరుకులు నాణ్యమైనవిగా, కూరగాయాలు తాజాగా ఉండాలని జైలు సిబ్బందికి సూచించారు.

నియామకం



గీతకార్మిక సంఘం కార్యవర్గ సభ్యులు

వీణవంక: మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ సర్వాయి పాపన్న గీతకార్మిక సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చేపూరి మొగిళి, ఉపాధ్యక్షుడిగా తిప్పని చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా సతీశ్ నియామకయ్యారు. ఈసందర్భంగా మొగిళి మాట్లాడుతూ.. గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మల్లయ్య, శ్రీనివాస్, అశోక్, వెంకటేశ్, శీను, అనిల్, కొంరయ్య, శంకరయ్య, ఐలయ్య, రాజయ్య ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలి



మాట్లాడుతున్న రాజిరెడ్డి

మానకొండూర్: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంది రాజిరెడ్డి అన్నారు. బీజేపీ చేపట్టనున్న గావ్ చలో వర్క్‌షాప్ సన్నాహక సమావేశం శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడారు. ఫిబ్రవరి 4 నుంచి 11వ తేదీ వరకు పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కార్యకర్తలకు తెలిపారు. ప్రతీ గ్రామానికి ప్రవాసి కార్యకర్తలు వెళ్లాలని సూచించారు. అదే గ్రామంలో దార్మిక ప్రదేశాలను సందర్శించాలని, అక్కడే నిద్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటరు కత్తి ప్రభాకర్, బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, అప్పని తిరుపతి, రావుల శంకరాచారీ, మొగిలి శ్రీనివాస్, బోళ్ల శ్రీరాములు, రమేశ్, శీలం కుమార్, మార్కొండ రమేశ్‌పటేల్, కోటేశ్వర్, వీరస్వామి పాల్గొన్నారు.

వీహెచ్‌పీ మండల కార్యవర్గం



వీహెచ్‌పీ కార్యకర్తల సమావేశం

చొప్పదండి: దేశ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు యువత నడుం బిగించాలని, గోరక్షణకు ప్రతి ఒక్కరూ జాగృతం కావాలని విశ్వ హిందు పరిషత్ జిల్లా కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్ కోరారు. విశ్వ హిందూ పరిషత్ మండల కార్యవర్గం ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలశాఖ అధ్యక్షుడిగా పడకంటి కృష్ణ, కార్యదర్శులుగా దండె లింగన్న, కటుకం మహేశ్, ఉపాధ్యక్షులుగా సిరిపురం శ్రీనివాస్, సిరిపురం మొండయ్య, సహాయ కార్యదర్శిలుగా మొలుమూరి రమేశ్, కోశధికారిగా దండె మహేశ్, సత్సంగ్ ప్రముఖ్‌లుగా దూస రాము, పొన్నాల తిరుపతి, మాతృశక్తి ఇంచార్జీలుగా దండె లావణ్య, సహఇన్‌చార్జిగా దూస లావణ్య, జల్ల గీత, దండె జమున, దుర్గావాహిని ఇన్‌చార్జిగా తుమ్మ స్వాతి, తాటికొండ స్వప్న, గోరక్ష ప్రముఖ్‌గా చల్ల అనూష నియామకమయ్యారు. కార్యక్రమంలో మంచికట్ల మల్లేశం, సిరిపురం భాస్కర్, మారంపెల్లి నాగభూషణం, జిట్ట కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నంబర్‌ప్లేట్ లేకుంటే వాహనాలు సీజ్



హుజూరాబాద్: నంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపితే సీజ్ చేస్తామని టౌన్ సీఐ బోల్లం రమేశ్ అన్నారు. శుక్రవారం హుజూరాబాద్–జమ్మికుంట ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. నెంబర్ ప్లేట్‌లేని, ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను పట్టుకున్నామని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు.

ఓటుహక్కు వినియోగంపై అవగాహన



మహిళా సంఘాల సభ్యులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న నరేశ్

జమ్మికుంట: పట్టణంలోని 6వ వార్డు హౌజింగ్ బోర్డు కాలనీలో కౌన్సిలర్ శ్రీపతి నరేష్ ఆధ్వర్యంలో మహిళ సంఘాలతో ఓటరు నమోదు, ఓటుహక్కు వినియోగం, రుణాలపై మహాసభ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘాల నిర్వహణ, ప్రభుత్వ అందించే సహాయ సహకారాలపై చర్చించారు. అనంతరం ఓటుహక్కు వినియోగంపై సంఘాల సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీఎల్ఎఫ్ఆర్పీ మంజుల, టీఎల్ఎఫ్ఆర్ సరళ, వార్డు ఆఫీసర్ తరంగిణి, బీఎల్ఓ షాహిన్, ఆశాశ్రీలత, ఆర్పీ లతతోపాటు మహిళలు పాల్గొన్నారు.

మొలంగూర్‌లో ఉపాధిహామీ దినోత్సవం



వేడుకలు జరుపుకుంటున్న ఉపాధి కూలీలు, అధికారులు

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్‌లో శుక్రవారం ఉపాధిహామీ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ అనుపమ కేక్‌కట్ చేశారు. గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయం సమీపంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలు వద్దకు తహసీల్దార్ వెళ్లి మాట్లాడారు. కార్యక్రమంలో కార్యదర్శి మమత, ఫీల్డ్‌అసిస్టెంట్ రాజ్‌కుమార్, కూలీలు స్వరూప, అంజలి, ఉమ, వెంకటమ్మ పాల్గొన్నారు.

పెండింగ్ నిధులు విడుదల చేయాలి

వీణవంక: పెండింగ్ స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మాట్లాడుతూ నూతన విద్యావిధానం రద్దు చేయాలని, కార్పొరేట్ విద్య బలోపేతానికి కేంద్రం కుట్రలు చేస్తుందని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, అద్దె భవనాలలో స్కూళ్లకు సొంత భవనాలను నిర్మించాలని కోరారు. అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో మెస్ చార్జీలను పెంచాలని, పెండింగ్ మెస్ బిల్లులను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో వంశీ, శ్రీకాంత్, విజయ్, భాను ఉన్నారు.

పరామర్శ

రామడుగు: మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన పదోతరగతి విద్యార్థి తడగొండ మధుమిత శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. అలాగే లక్ష్మణ్‌రావు మృతి చెందగ ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సమ్మక్క సారలమ్మ జాతర టెండర్లు పూర్తి

కరీంనగర్ కల్చరల్: చింతకుంటలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా శుక్రవారం పలు అంశాలకు టెండర్లు పూర్తయినట్లు జాతర అధికారి నాగుల అనిల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్కింగ్, పాన్‌షాప్, హోటల్, స్వీట్ హౌస్‌తో పాటు బెల్లం, కొబ్బరికాయలు, కోళ్ల అమ్మకాలకు టెండర్లు పూర్తయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతర ఈవో నాగుల అనిల్‌కుమార్, క్లర్క్ మహేందర్, జాతర వ్యవస్థాపకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు వెంకన్న బ్రహ్మోత్సవాలపై సమీక్ష

కరీంనగర్ కల్చరల్: నగరంలోని మార్కెట్ రోడ్‌లో గల వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలపై శనివారం సమీక్ష సమావేశ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకన్న తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఉదయం స్వామివారిని దర్శించుకున్న అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్రహ్మోత్సవాలపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు..